RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

4 జనవరి 2023

మంగళవారం | మేడ్చల్
సంపుటి : 5, సంచిక :305

ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## జాతీయ రహదారిపై పల్టీ కొట్టిన గ్యాస్ ట్యాంకర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నగర శివారు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై గ్యాస్ ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ట్యాంకర్ నుండి గ్యాస్ లీక్ అవుతుందని వాహనాదారులు భయాందోళనతో పరుగులు తీశారు. రోడ్డుకు అడ్డంగా ట్యాకర్ బోల్తా కొట్టడంతో కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ ఏర్పాడి వాహనాలు భారీగా నిలిచిపోయిన్నాయి. ట్యాంకర్ డ్రైవర్‌కు గాయాలు కావడంతో అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.

-మిగతా2లో

# బీఆర్ఎస్‌కు జాతీయ అధ్యక్షుడెవరు..?

- మొన్న ఏపీ నేతలను కేసీఆరే పిలిపించారు: బండి సంజయ్
- బీఆర్ఎస్ లో చేరిన ఏపీ నేతలు
- ఏపీ నేతలను తీసుకువచ్చేందుకు కేసీఆర్ 100 కార్లు పంపారన్న బండి సంజయ్
- తెలంగాణలో బీఆర్ఎస్ కు అధ్యక్షుడు లేరని వెల్లడి
- ఏపీకి మాత్రం అధ్యక్షుడ్ని ప్రకటించారని వ్యంగ్యం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఏపీ నేతలు రావెల కిశోర్ బాబు, తోట చంద్రశేఖర్, పార్థసారథి తదితరులు నిన్న తెలంగాణ సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం తెలిసిందే. ఏపీ నేతలకు పార్టీ కండువా కప్పిన కేసీఆర్ వారిని బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. అంతేకాదు, తోట చంద్రశేఖర్ ను బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడిగా ప్రకటించారు. దీనిపై తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ స్పందించారు. ఏపీ నేతలను కేసీఆరే హైదరాబాద్ కు పిలిపించారని ఆరోపించారు. ఏపీ నేతలను తీసుకువచ్చేందుకు 100 కార్లు పంపారని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ కు అధ్యక్షుడు లేరు కానీ, ఏపీకి మాత్రం ప్రకటించారని ఎద్దేవా చేశారు. అసలు, బీఆర్ఎస్ కు జాతీయ అధ్యక్షుడు ఎవరు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రజలను గతంలో కేసీఆర్ అవమానించింది నిజం కాదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. నిన్నటి సభలో కేసీఆర్ కనీసం జై తెలంగాణ అని కూడా అనలేదని ఆరోపించారు. కేసీఆర్ ఇంకా 2014లోనే ఉన్నాడని, కేసీఆర్ కు మైండ్ అప్ డేట్ కాలేదని వ్యంగ్యంగా అన్నారు. భారత్ ఇవాళ ఆయుధాలు తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తోందని, కరోనా సంక్షోభ సమయంలో వ్యాక్సిన్ తయారుచేసి 100కి పైగా దేశాలకు పంపిందని బండి సంజయ్ వివరించారు. కేసీఆర్ గనుక ప్రపంచ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి అన్నిదేశాలు తిరిగితే అప్పుడు భారత్ ఘనత అర్థమవుతుందని వ్యాఖ్యానించారు.

## మహిళా హక్కుల కోసం పోరాడిన మహనీయురాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మహిళా హక్కులను సాధించడం ద్వారానే మానవ హక్కుల సాధన సంపూర్ణమవుతుందనే విశ్వాసంతో తన జీవితకాలం పోరాడిన మహనీయురాలు సాయిత్రీబాయి పూలే అని సీఎం కేసీఆర్ అన్నారు. దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా భారత జాతికి ఆమె అందించిన సామాజిక సమానత్వ జ్ఞానాన్ని, చారిత్రక కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. కుల, లింగ వివక్షలతో కూడిన విలువలు, మూఢ

-మిగతా2లో



## అసమ్మతి నేతలకు ఖర్గే ఫోన్..

**హైదరాబాద్(గోదావరి):** బోయిన్ పల్లి ఐడియాలజీ సెంటర్లో జరిగే కాంగ్రెస్ శిక్షణా తరగతులకు హాజరుకావాలని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అసమ్మతి నేతలకు ఫోన్ చేశారు. దీంతో

-మిగతా2లో

## మీటర్లు పెట్టలేదని నిధులు ఇస్తలేరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ ప్రభుత్వం బోరు బావుల కాడ కరెంటు మీటర్లు పెట్టలేదనే అక్కసుతోనే కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల నిధులను ఆపేసిం దని మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఏడాదికి రూ.6వేల కోట్లు చొప్పున గత రెండేళ్లలో రూ.12వేల కోట్లు ఆపారని పేర్కొన్నారు. ఈ కారణం వల్లే రాష్ట్ర ప్రభుత్వానికి

-మిగతా2లో



## హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ప్రమోషన్లు కల్పించాలి

**హైదరాబాద్(శుభతెలంగాణ):** విద్యుత్ సంస్థలో షరతులతో కూడిన ప్రమోషన్ లను వెంటనే నిలిపివేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా

-మిగతా2లో



## పెద్దగట్టు జాతరకు రూ.5 కోట్లు విడుదల

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో రెండో అతి పెద్దదైన పెద్దగట్టు లింగమం తు లస్వామి జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు మంగ ళవారం జీఓ జారీ అయింది. యాద ˇవుల ఆరాధ్య దైవమైన లింగమంతులస్వామి జాతర ఫిబ్రవరి 5 నుంచి ఐదు రోజుల పాటు కొనసాగనుంది.

-మిగతా2లో

## ముగిసిన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం

- హైదరాబాదులో గోదావరి నదీ యాజమాన్య బోర్డు
- పాల్గొన్న ఏపీ ఈఎన్ సీ నారాయణరెడ్డి
- తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరాలు పట్టించుకోవడంలేదని వ్యాఖ్యలు




**హైదరాబాద్(శుభతెలంగాణ):** హైదరాబాదులో నిర్వహించిన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావే శం ముగిసింది. అనంతరం ఏపీ ఈఎన్ సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, గోదావరిలో నీటి లభ్యత, రాష్ట్రాల వాటా తేల్చాలని అడిగామని వెల్లడించారు. నీటి లభ్యతపై కేంద్ర జలసంఘంతో


-మిగతా2లో

# భారత్‌లో 5 ఎక్స్‌బిబి కేసులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** : అమెరికాలో కరోనా కేసులు విపరీతంగా పెరగడానికి కారణమైన కరోనా ఎక్స్‌బిబి 1.5 వేరియంట్ కేసులు భారత్‌లో నమోదయ్యాయని ఇన్సకాగ్ ( ఇండియన్ సార్స్ కొవి 2 జీనోమిక్స్ కన్సార్టియమ్ ( ఇన్సకాగ్) డేటా వెల్లడించింది. ఈ ఐదు కేసుల్లో మూడు గుజరాత్‌లో, కర్ణాటక, రాజస్థాన్‌ల్లో ఒక్కొక్కటి వంతున బయటపడ్డాయని మంగళవారం వివరించింది. ఎక్స్‌బిబి వేరియంట్ ఒమిక్రాన్ ఎక్స్‌బిబి వేరియంట్‌కు సంబంధించింది. ఒమిక్రాన్ బిఎ. 2జ 10.1, బిఎ .2.75 సబ్‌వేరియంట్ల తిరిగి స మ్మేళనం కావడం వల్ల ఇది ఏర్పడింది. ఎక్స్‌బిబి, ఎక్స్‌బిబి 1.5 ఈ రెండూ కలయికతో అమెరికాలో మొత్తం కేసుల్లో 44 శాతం వర కు ఇవి వ్యాపించాయి. కొవిడ్ 19 వేరియం ట్ ఒమిక్రాన్, దాని ఉపవేరియంట్లు ఎక్స్‌బిబితో కలిసి భారత్‌లో విపరీతంగా విజృంభిస్తున్నాయని ఇన్సకాగ్ వివరించింది.




## 1950 నుంచి సుప్రీంకోర్టు అన్ని తీర్పుల కాపీలు
# ఆన్ లైన్ లో ఉచితం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సుప్రీంకోర్టు ఓ బృహత్తర కార్యక్రమా నికి శ్రీకారం చుట్టింది. గడిచిన 72 ఏళ్లలో సుప్రీంకోర్టు జారీ చేసిన 34, 000 తీర్పుల ప్రతులను డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకువ చ్చింది. ఇందుకు సంబంధించిన ఈ-సీఎస్ఆర్ ప్రాజెక్ట్ ను చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రారంభించారు. తీర్పుల డిజిటల్ కాపీలు ప్రజలందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా యువ న్యాయవాదులకు ఇది అనుకూలంగా ఉంటుంది. సుప్రీంకోర్టు వెబ్ సైట్ కు వెళితే అక్కడ ఈ-సీఎస్ఆర్ వెబ్ పోర్టల్ లింక్ ఉంటుందని చీఫ్ స్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటించారు. ముఖ్యంగా పరిశోధన చేసే యువ న్యాయవాదులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. భవిష్యత్తు అధునాతన భారత న్యాయ వ్యవస్థకు దీన్ని తొలి అడుగుగా పేర్కొన్నారు. ఎంతో దూరం ప్రయాణించి లైబ్రరీలో ఎన్నో పుస్తకాలను తిరగేయాల్సిన ఇబ్బంది ఈ ప్రాజెక్ట్ తో తప్పుతుందన్నారు. సుప్రీంకోర్టు ఎడిటోరియల్ విభాగం, అధికారులు కలసి 15 రోజుల వ్యవధిలోనే 34,013 తీర్పు కాపీలను డిజిటల్ గా మార్చడం గమనార్హం.

## వరంగల్ లో సిఐ, ఇద్దరు ఎస్ఐలు సస్పెండ్




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గీసుగొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్.వెంకటేశ్వర్లు, దామెర పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఎ. హరిప్రియ, సుబేదారి ఎస్.ఐ పి.పున్నం చందర్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.ఆర్ రంగనాథ్ ఉత్తర్వులు జారీచేశారు. ఇన్‌స్పెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్.ఐ హరిప్రియ ఇరువురు కొద్ది రోజులుగా హద్దులు మీరి వ్యవహరించడంతో మహిళ ఎస్.ఐ భర్త ఫిర్యాదు చేయడంతో విచారణ అనంతరం పోలీస్ కమిషనర్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు, మహిళ ఎస్.ఐ

-మిగతా2లో



## గాలి మోటర్ల వచ్చి గాలి మాటలు చెప్పిండు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎం కేసీఆర్‌పై వైఎస్సాఆర్టీపీ అధ్యక్షురా లు షర్మి ల ఫైర్ అయ్యారు. గాలి మాటలు చెప్పడం మిన హా జనం కోసం ఏం చేయలేదని అన్నారు. రైతు లు ఆగమైనా నయాపైసా చేయని కేసీఆర్.. వారి పేరుతో రాజకీయం

-మిగతా2లో

## మీటర్లు పెట్టలేదని నిధులు ఇస్తలేరు

-మొదటి పేజి తరువాయి

నిధుల కొరత ఎదురైందని, అయినా సంక్షేమ పథకాల అమలును ఆపలేదని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి గత ఐదేళ్లకు సంబంధించిన రూ.30వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉందని చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థలను కేంద్రం అమ్ముతుంటే.. తాము కాపాడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని కూడా చేపడుతున్నామని గుర్తు చేశారు. నల్లగొండలోని మర్రిగూడలో నిర్మించిన 30 పడకల సీహెచ్సీ హాస్పిటల్ ను మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు.

మునుగోడు బై పోల్ టైంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆస్పత్రిని నిర్మించి మర్రిగూడ ప్రజలకు అందిస్తున్నామని వెల్లడించారు. 42 మంది వైద్య సిబ్బంది మర్రిగూడకు వచ్చారంటే అది సీఎం కేసీఆర్ దార్శనిక పాలన వల్లే సాధ్యమైందన్నారు. అంబులెన్సు, డిజిటల్ ఎక్స్ రే మిషన్ ను కూడా మర్రిగూడ ఆస్పత్రికి ఇచ్చామని తెలిపారు. "మర్రిగూడ హాస్పిటల్ కు జనరేటర్ , అల్ట్రా సౌండ్ మెషిన్ ను కూడా మంజూరు చేస్తాం. గైనిక్ డాక్టర్ ను ఇక్కడి ఆస్పత్రికి కేటాయిస్తం. క్యాటరాక్ట్ ఆపరేషన్లు ఇక్కడనే చేయించుకునేటట్టు ఏర్పాట్లు చేస్తం. మునుపెన్నడూ లేని విధంగా నల్లగొండ జిల్లాకు సీఎం కేసీఆర్ 2 మెడికల్ కాలేజీలు మంజూరు చేశారు" అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

## పెద్దగట్టు జాతరకు రూ.5 కోట్లు విడుదల

-మొదటి పేజి తరువాయి

సమ్మక్క, సారలమ్మ జాతర తరువాత ఆ స్థాయిలో జనం వచ్చే రెండో అతి పెద్ద జాతరగా లింగమంతుల స్వామి తిరునాళ్లకు గుర్తింపు ఉంది.

ఈ జాతరను సమైక్య రాష్ట్రంలో కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. స్వరాష్ట్రంలో దీనికి నిధుల వరద కొనసాగుతుండగా.. పెద్దగట్టు రూపురేఖలే మారిపోయాయి. రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2015 ఫిబ్రవరిలో జరిగిన మొదటి జాతరకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించారు. ఇందుకోసం జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి సీఎం స్పెషల్ డెవల్‌మెంట్ ఫండ్ నుంచి రూ.2.10 కోట్లు తీసుకొచ్చారు. రెండేండ్ల తరువాత 2017లో జాతరను మరింత వైభవోపేతంగా నిర్వహించేందుకు రూ.1.29 కోట్లు, 2019లో రూ.1.75 కోట్లు, 2021లో రూ.2 కోట్లు ఖర్చు చేశారు. తాజాగా వచ్చే నెలలో జరుగనున్న జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం మరో రూ.5 కోట్లు మంజూరు చేసింది. ఆ నిధులతో ప్రణాళికాబద్ధంగా సకల సౌకర్యాలు కల్పిస్తామని లింగమంతుల స్వామి ఆలయ పాలకవర్గ చైర్మన్ కోడి సైదులు యాదవ్ తెలిపారు. జాతరకు రూ.5 కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు, అందుకు కృషి చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## గాలి మోటర్ల వచ్చి గాలి మాటలు చెప్పిండు

-మొదటి పేజి తరువాయి

చేయడాన్ని తప్పుబడుతూ ట్వీట్ చేశారు. "అకాల వర్షాలకు గోదారి ఉగ్రరూపం దాల్చితే.. అధికారికంగానే 26వేల కుటుంబాలు ఆగమైతే.. లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగితే.. వేలాది ఇండ్లు వరదల్లో కొట్టుకుపోతే.. గాలి మోటార్ లో వచ్చి గాలి మాటలు చెప్పాడ"ని వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. "కారులో వచ్చి కారు కూతలు కూశాడు దొర" అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. "ఇది క్లౌడ్ బరస్ట్ అని.. విదేశీ కుట్ర" అని జనం చెవుల్లో పువ్వులు పెట్టాడని ఆరోపించారు. వరద బాధితులకు 2వేల ఇండ్లు.. గోదావరి కరకట్టకు రూ.వెయ్యి కోట్లు.. ములుగు జిల్లాకు రూ.2.50కోట్లు.. భద్రాచలం జిల్లాకు రూ.2.30కోట్లు.. భూపాలపల్లికి రూ.2కోట్లు.. మహబూబాబాద్ కు రూ.1.5కోట్లు.. అంటూ మాటలతో కోటలు కట్టాడు తప్పితే..ఆరు నెలలైనా ఒక్క రూపాయి ఇవ్వలేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. "వరదల్లో వేలాది మంది రైతులు ఆగమైనా.. నయా పైసా సాయం చేయని దొర.. కిసాన్ పేరు చెప్పి రాజకీయాలు చేయడానికి సిగ్గుండాలె" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట గెలవనోడు, రచ్చ గెలుస్తాడట... నీ మాటల మూటలు.. హామీల కోటలను జనం మర్చిపోర"న్న షర్మిల... రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## వరంగల్ లో సిఐ, ఇద్దరు ఎస్ఐలు సస్పెండ్

-మొదటి పేజి తరువాయి

హరిప్రియ ఇరువురిని సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వురులు జారీచేసారు. మరో సంఘటనలో సుబేదారిలో నివాసం వుంటున్న ఓ యువతి గత కొద్ది రోజులుగా లైంగిక వేధింపులు గురికావడంతో రక్షణ కోసం సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పి. పున్నంచందర్‌ను ఆశ్రయించగా సదరు ఎస్.ఐ. నిందితుడిపై కేసు నమోదు చేయకుండా నిందితుడితో రాజీపడాల్సిందిగా బాధితురాలికి ఎస్.ఐ సూచినట్లుగా వచ్చిన పిర్యాదుపై ఎస్.ఐ సుబేదారిని సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసారు.

## మహిళా హక్కుల కోసం పోరాడిన మహనీయురాలు

-మొదటి పేజి తరువాయి

విశ్వాసాలతో కునారిల్లుతున్న నాటి సమాజాన్ని, సమ సమాజం దిశగా నడిపించేందుకు సావిత్రీబాయి పూలే తన జీవితాన్ని ధారపోశారని సీఎం అన్నారు. ఈ క్రమంలో భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహం మహెూన్నతమైందని, నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కేసీఆర్ కొనియాడారు.

బడుగు బలహీన వర్గాలు, మహిళల సమాన హక్కుల సాధన కోసం తాను ఎంచుకున్న మార్గంలో ఎన్నో ఛీత్కరింపులు అవమానాలు ఎదురైనా, మొక్కవోని దీక్షతో ప్రతిఘటిస్తూ సావిత్రీబాయి ముందుకు సాగారని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. విద్వేషాలకు వ్యతిరేకంగా తన ఆశయాల సాధన కోసం ధృఢ చిత్తంతో మహా సంకల్పంతో.. సావిత్రిబాయి పోరాడారని ఆయన కీర్తించారు. సంఘసంస్కర్తగా, రచయిత్రిగా సామాజిక సంస్కరణలకై నడుం బిగించిన బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశాభ్యున్నతికి సావిత్రీబాయి అందించిన స్ఫూర్తిని నేటితరం కొనసాగించాలని సీఎం పిలుపునిచ్చారు. భారత దేశ ప్రగతికి సామాజికాభ్యున్నతికి వారి ఆలోచనలు నేటికీ ఆచరణ యోగ్యమైనవేనని సీఎం తెలిపారు. జీవితపు చివరి క్షణం వరకు పీడిత ప్రజల సేవకోసమే అంకితమైన సావిత్రిభాయి పూలే సేవాతత్పరత, యావత్ భరతజాతికి ప్రాత:స్మరణీయమని సీఎం కేసీఆర్ తెలిపారు.

## హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ప్రమోషన్లు కల్పించాలి

-మొదటి పేజి తరువాయి

బీసీ, ఓసీ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని క్యాడర్ ల ప్రమోషన్ లను సమీక్షించాలని తెలిపారు. ఉద్యోగుల సినియార్టీని మెరిట్ ప్రాతిపదికన విద్యుత్ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 5న యాదగిరిగుట్టలో విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు.

# సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయం



**కోదాడ,** సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని పలువురు పెరిక హాస్టల్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు లక్సర్ ప్రభాకర్ వర్మ పిలుపుమేరకు పట్టణంలోని పెరిక హాస్టల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యంగా మహిళల హక్కుల కోసం స్త్రీ విద్య కోసం విశేష కృషి చేసిన మహనీయురాలని అని ఆమె సేవలను గుర్తు చేశారు. మహిళలు చదువుకునే హక్కు లేని ఆ రోజుల్లో జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది మహిళా పాఠశాలలను స్థాపించిన ఘనత వారిదేనన్నారు. ఈ కార్యక్రమంలో పెరికా హాస్టల్ కమిటీ అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్ధన్, పెరిక సంఘం గౌరవ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, కొక్కు లక్ష్మీనారాయణ, పాయిలి జయరామయ్య, గుండు అనురాధ, తిపిరిశెట్టి సుశీల రాజు, బరపటి కోటేశ్వరరావు, బత్తిని కృష్ణ, బొలిశెట్టి వెంకటేశ్వర్లు (బివి), పాయిలి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు రామినేని సత్యనారాయణ, కృష్ణయ్య, వనం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా ఖాతాదారులకు సుధ బ్యాంక్ సేవలు



**కోదాడ,** ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సుధా బ్యాంకు పని చేస్తుందని ఆ బ్యాంకు చైర్మన్ మీలా మహాదేవ్ పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఖాతాదారుల ఆదరాభిమానాలతో బ్యాంకు అభివృద్ధి చెందుతూ వస్తుందన్నారు. తమ బ్యాంకులో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ,గృహ రుణాలు, బంగారం పై రుణాలు ,వ్యక్తిగత రుణాలను తక్కువ వడ్డీకి అందజేస్తున్నామని ఖాతాదారులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా ఖాతాదారులకు అన్ని రకాల సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. అతి త్వరలో ఖాతాదారుల సౌకర్యార్థం డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, డైరెక్టర్లు భువనగిరి భాస్కర్, చంద్రశేఖర్, ఏపూరి శ్రవణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపాటి పద్మా మధుసూదన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జయప్రకాష్, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ళ సీతారామయ్య, కోదాడ సంఘం అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ,గంట సత్యనారాయణ, స్వామి వెంకటేశ్వర్లు, అడ్వకేట్ సీతారామరాజు, మేకల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సన్నిధానంలో మహా పడి పూజ మహెూత్సవం



**కోదాడ,** కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్ లో గల గాలి రమేష్ బ్రదర్స్ సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం ప్రతిరోజు నిర్వహిస్తుంటారు. గాలి శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం సుమారు 25 వేల మంది మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం అన్నదాత కోదాడ పట్టణ మహిళా అధ్యక్షురాలు రోజా రమణి దంపతులు ప్రతిరోజు సుమారు 500 మంది స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. నిర్వాకుడు గాలి శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ 4వ తారీకు బుధవారం సన్నిధానంలో ఉదయం 10 గంటలకు మహా పడి పూజ మహెూత్సవం కలదని అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవాని స్వాములు, మాల ధరించిన ప్రతి భక్తుడు పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మహా శివలింగానికి ప్రతి భక్తుడు పాలాభిషేకం చేయుటకు అవకాశం కలదని, వినియోగించుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. పూజ అనంతరం తీర్థ, ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారాం సింగ్, సూర్య రెడ్డి, పట్టా నాగరాజు, రంగారావు, లింగయ్య, డాక్టర్ యశ్వంత్ కుమార్, చక్రారెడ్డి, మాల ధారణ స్వాములు పాల్గొంటున్నారు.

## మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీపై విజిలెన్స్ శాఖ విచారణ



**కోదాడ,** కోదాడ మండలంలోని చిమిర్యాల గ్రామ రెవెన్యూ పరిధిలో గల మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీ పై వచ్చిన ఆరోపణలపై మంగళవారం విజిలెన్స్ శాఖ డిఎస్పి కమలాకర్ రెడ్డి విచారించారు. వివరాల్లోకి వెళితే చిమిర్యాల గ్రామస్తుడైన కొండా పూర్ణాచంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీ నాలా కన్వర్షన్ లేకుండా మైనింగ్ పనులు చేపట్టుతూ, రైతు బంధు పొందుతూ అలాగే ఎన్ఎస్పీ ఆక్రమించి అనుమతి పొందిన దాని కంటే ఎక్కువ విస్తీర్ణంలో గ్రానైట్ ని వెలికి తీస్తూ, ఫ్యాక్టరీ లోపల అక్రమ నిర్మాణాలు పలు ఆరోపణలపై విజిలెన్స్ డిఎస్పి ఫ్యాక్టరీ మొత్తం తిరిగి పరిశీలించారు. ఈ విచారణలో భాగంగా జియాలజిస్ట్ అధికారులను, రెవెన్యూ అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి పిర్యాదుపై దర్యాప్తు చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపించి చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ డీఎస్పీ పేర్కొన్నారు. డిఎస్పి వెంట జియాలజిస్ట్ ఏజి రాంబాబు, విజిలెన్స్ ఎస్ఐ గౌస్, మైనింగ్ ఆర్ ఐ కృష్ణంరాజు, రెవెన్యూ ఆర్ఐ కళ్యాణి, మండల సర్వేయర్ బిక్యా నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అసమ్మతి నేతలకు ఖర్గే ఫోన్..

-మొదటి పేజి తరువాయి

సీనియర్ నేతలు రేపటి మీటింగ్ కు వెళ్లాలా ? వద్దా ? అనే ఆలోచనలో ఉన్నారు. ఇటీవలే ఏఐసీసీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ రాష్ట్రానికి వచ్చి అసమ్మతి నేతలతో మాట్లాడారు. పీసీసీ చీఫ్ వర్గం నాయకులతో పాటు సీనియర్లతో వరుస భేటీలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. నేతలంతా కలిసి పనిచేయాలని చెప్పారు. ఏవైనా సమస్యలుంటే పార్టీలోనే చర్చించుకోవాలని... బహిరంగ విమర్శలు, కామెంట్స్ చేయొద్దన్నారు. అయితే రాష్ట్రంలో డిగ్గీ టూర్ తర్వాత కూడా పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాలేదని తెలుస్తోంది. డిసెంబర్ లో జరిగిన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలకు కూడా సీనియర్లెవరూ అటెండ్ కాలేదు.

## ముగిసిన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం

-మొదటి పేజి తరువాయి

శాస్త్రీయ అధ్యయనం చేయించాలని బోర్డు నిర్ణయించినట్టు తెలిపారు. ఇక, తెలంగా ణ ప్రాజెక్టులపై అభ్యంత రాలు ఉన్నా పట్టించుకోవడంలేదని అన్నారు. నీటి లభ్యత ఉండగా గూడెంలో అదనపు ఎత్తిపోతల పథకం ఎందుకని అడిగామని ఈఎన్ సీ నారాయణరెడ్డి వెల్లడించారు. గూడెం ఎత్తిపోతలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని చెప్పామని తెలిపారు. టెలీమెట్రీ ఐదు చోట్లే ఏర్పాటు చేయాలని తెలంగాణ కోరిందని అన్నారు. అయితే టెలిమెట్రీ ఎక్కువచోట్లే ఏర్పాటు చేయాలని తాము కోరామని వివరించారు. పోలవరంపై చర్చకు గోదావరి బోర్డు సరైన వేదిక కాదని చెప్పామని ఆయన వెల్లడించారు. పోలవరంపై తెలంగాణ అభ్యంతరాలను ఇప్పటికే చర్చించామని తెలిపారు. పోలవరంపై తెలంగాణ అభ్యంతరాలు, సమస్యలు పరిష్కారం అయినట్టేనని పేర్కొన్నారు.

## సమాజానికి వారధులు జర్నలిస్టులు

**కోదాడ, :** సమాజానికి శాశ్వత వారధులు జర్నలిస్టులు అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కొనియాడారు.మంగళవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టు హౌసింగ్ కో-పరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలుగులోకి తేవడంలో జర్నలిస్టుల పాత్ర ఆమోగమైనదని ఆయన అన్నారు. త్వరలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానన్నారు.జర్నలిస్టులు చిరకాల కోరిక అయిన ఇల్లు ,ఇంటి స్థలాల సాధనకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు అంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు పడిశాల రఘు,కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు,హరి కిషన్ రావు, డైరెక్టర్స్: మల్లికార్జున రావు,సోమపంగు గణేశ్, వెన్నబోయిన పూర్ణచంద్రరావు,అక్కిరాజు సంపత్, పిడమర్తి గాంధీ గోపాలకృష్ణ,లక్ష్మణ్,వాసు, సంపత్, పాల్గొన్నారు.

## శబరిమలలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

*-సమాజ శ్రేయస్సుకై ఆధ్యాత్మిక కార్యక్రమాలు*

**కోదాడ, :** కోదాడ పట్టణానికి చెందిన అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, ఆర్గనైజర్ జగని ప్రసాద్, 18వ పడి సందర్భంగా శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానంలో నడకదారి నుండి వెళ్ళు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి సుమారు పదివేల మందికి పైగా అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప నామస్మరణతో తాము గత అనేక సంవత్సరాలుగా హిందూ ధర్మ పరిరక్షణ కోసం, సమాజ శ్రేయస్సు కోసం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోటీమ్ లీడర్ యస్వంత్ స్వామి,బోనగిరి శ్రీను స్వామి,వినయ్ స్వామి, సాయి మణికంఠ స్వామి, చక్రి స్వామి, హరి హర పుత్ర భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై పల్టీ కొట్టిన గ్యాస్ ట్యాంకర్

-మొదటి పేజి తరువాయి

స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం%ౌా%గుజరాత్ నుండి టిఎన్ 88జె0366 నంబర్ గల ఎల్పీజి గ్యాస్ ట్యాంకర్ చైన్నెకి బయలుదేరింది. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా అబ్దుల్లాపూర్‌మెట్ రాగానే విజయవాడ జాతీయ రహదారిపై గ్యాస్ ట్యాంకర్ అదుపు తప్పి డివైండర్‌ను ఢీకొట్టి బోల్తా కొట్టింది. పోలీసులు సహాయక చర్యలు తీసుకున్నారు. భారీ గ్యాస్ ట్యాంకర్ జాతీయ రహదారిపై అడ్డంగా పడిపోవడంతో పక్కకు తరించేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. గ్యాస్ లీక్ కాకుండా చర్యలు తీసుకున్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
4 జనవరి 2023
www.subhatelangana.in


# మహిళా అభ్యున్నతే ధ్యేయంగా పని చేసిన సంఘ సంస్కర్త "సావిత్రిబాయి పూలే....

- స్త్రీ సాధికారత కోసం, వారి హక్కుల కోసం కృషి చేసిన సావిత్రి బాయి జీవితం ఆదర్శప్రాయం.
- వారు చూపిన మార్గాన్ని అనుసరించడమే వారికి మనం ఇచ్చే నివాళి.
- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బుస్సాపూర్ శంకర్

**(నిజామాబాద్/శుభ తెలంగాణ/జనవరి 3)**సావిత్రి బాయి పూలే చూపిన బాటలో నడుస్తామని, స్త్రీ సాధికారత కోసం,వారి హక్కుల కోసం కృషి చేసిన సావిత్రి బాయి జీవితం ఆదర్శప్రాయమని.వారు చూపిన మార్గాన్ని అనుసరించడమే వారికి మనం ఇచ్చే నివాళి అని సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు,నిజామాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బుస్సాపూర్ శంకర్ తెలిపారు .నిజామాబాద్ నగరంలోని ఐటిఐ కాలేజిలో ఉన్న సావిత్రి బాయి పూలే విగ్రహానికి బుస్సాపూర్ శంకర్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గారు సుమారు 193 సంవత్సరాల క్రితమే సమాజం పట్ల అవహగణతో , జాతిని జాగృతం చేశారన్నారు.అడబిడ్డల విద్య పట్ల సావిత్రి బాయి పూలే విశేష కృషి చేశారన్నారు .స్త్రీ వివక్ష చూపుతున్న ఆ రోజుల్లోనే ఆడ బిడ్డలకు ఉచితంగా విద్య బోధించిన ఘనత సావిత్రి బాయి పూలే గారిదేనని అన్నారు.ఐటీఐ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈతరం యువకులు ఆ మహనీయులులను గౌరవించడం ఎంతో శుభ పరిణామని,విద్యార్థులు అన్ని కార్యక్రమాలలో ఇలాగే చురుకుగా పాల్గొనాలని అన్నారు.ప్రతి ఒక్కరు ఆ



మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్,పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ ,వాన్కార్ గణేష్,పార్టీ యువజన నాయకులు బాలేకర్ మనీష్ తేజ,సాగర్ గౌడ్,నవీన్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ డిజిగ్నేటెడ్ కౌన్సిల్ సెలక్షన్ కమిటీ ఎంపికపై అనేక అభ్యంతరాలు.....

- సోషల్ జస్టిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల అనిల్ శ్రీనివాస్
- ఆధ్వర్యంలో రిజిస్టర్ జనరల్,తెలంగాణ హైకోర్టు బార్ అధ్యక్షులకు వినతి పత్రం......




**తెలంగాణ హైకోర్టులో/శుభ తెలంగాణ/జనవరి 3)**తెలంగాణ హైకోర్టులో సీనియర్ డిజిగ్నేటెడ్ కౌన్సిల్ కొరకు 70 మంది అడ్వకేట్స్అప్లై చేయడం జరిగిందని, దీనిపై హైకోర్టు కొలిజయం లో ఉన్నటువంటి ముగ్గురు జడ్జిలు మరియు అడ్వకేట్ జనరల్ మరొక డిజిగ్నేటెడ్ సీనియర్ కౌన్సిల్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిన నేపథ్యంలో 70 మంది అడ్వకేట్స్ అప్లై చేయగా 36 మందిని సీనియర్ కౌన్సిల్గా సెలెక్ట్ చేయడం.ఈ యొక్క ఉన్నతమైన సెలక్షన్ కమిటీ ఎంపికపై అనేక అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి ఎందుకనగా ఈ సెలెక్ట్ అయిన అభ్యర్థులకు సెలెక్ట్ కాని అభ్యర్థులకు మధ్య తేడాలు చూసినట్లయితే వారి యొక్క సీనియారిటీగాని వారి యొక్క ప్రావీణ్యతని కానీ సరిగా చూసినట్లు లెదు.సెలెక్ట్ చేసినటువంటి వారిలో కొంతమంది సినియరిటి పై లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల అనిల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రిజిస్టర్ జనరల్ మరియు తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కు మెమొరాండం ఇవ్వడం జరిగింది అని,దీనిపై వెంటనే పున్హా సమీక్ష జరిపి వెంటనే అర్హులైన వారందరికీ డిజిగ్నేటెడ్ సీనియర్ కౌన్సిల్ గా అపాయింట్ చేయాలని లాయర్ సోషల్ జస్టిస్ డిమాండ్ చేస్తున్నది, లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమించడానికి లాయర్ల సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే 192వ జయంతి వేడుకలు......

**(కాప్రా/శుభ తెలంగాణ/జనవరి 3)**కాప్రా గాంధీనగర్ లోని కమ్యూనిటీ హాల్ ప్రాంగణం లో భారత దేశ ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు , సంఘ సంస్కర్త,మహిళాభ్యుదయవాది,మానవతావాది

సావిత్రి భాయి పూలే 192వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించి నివాళులర్పించిన గాంధీనగర్ యూత్ అసోసియేషన్.ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు శ్రీమతి మణెమ్మ,

గాంధీనగర్ మహిళలు జి నవనీత,ఎమ్ న్ రజని కుమారి,జి మౌనిక,యు శ్వేతా,పద్మ,సి జానకీరాణి,ఎమ్ మౌనిక,ఎమ్ సువర్ణ,టి మాలతి,జి రాజమణి,ఎం మౌనిక ,నాగలక్ష్మి ,డి నాగరాణి,యు పావని,గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జి కృష్ణ ,పి దశరథ గాంధీనగర్ యూత్



అసోసియేషన్ అధ్యక్షా ఉపాధ్యక్షులు జి సత్యనారాయణ,జి నర్సింగ్ రావ్,సభ్యులు జి కృష్ణ, హరి,శ్రీకాంత్ తదితరులు పాల్గొని సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమావేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నివాళులర్పించారు.

# జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపాలి - మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి





మంగళవారం నిజామాబాద్ సి.పి నాగరాజు,కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పలువురు పోలీసు అధికారులు మంత్రిని వేల్పూర్ క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల కొద్ది రోజులుగా తరచూ మంత్రి దృష్టికి వస్తున్న గంజాయి మహమ్మారి వినియోగంపై పోలీసు అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రాణాంతకంగా మారుతున్న గంజాయి అసలు ఎక్కడి నుండి సప్లయ్ అవుతుంది.?ఎక్కడికి సప్లయ్ అవుతుంది.?దాన్ని సరఫరా చేసే ముఠా ఎవరు..? మహమ్మారి భారిన పడిన వాళ్ళు ఎవరు..? అంతమొందించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు..తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై మంత్రి కూలంకషంగా పోలీస్ అధికారులతో చర్చించారు.

యువత భవిషత్తు నాశనం చేస్తూ..సమాజానికి ప్రమాదకరంగా మారిన గంజాయికి అడ్డుకట్ట వేయాలని,ఉక్కుపాదం తో అనిచివేయలాని పోలీసు అధికారులకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు. గంజాయి సాగు,దాన్ని సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పిడి యాక్టు కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. నిందితులు ఎంతటి వారైనా ఉపెక్షించేది లేదని,పచ్చని జీవితాలను విఛ్చిన్నం చేస్తున్న మహమ్మారి భరతం పట్టాలని మంత్రి పోలీసు అధికారులకు స్పష్టం చేశారు. అదే సమయంలో నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ తో మంత్రి ఫోన్లో మాట్లాడి జిల్లా పోలీసు యంత్రాంగం తో సమన్వయం చేసుకొని గంజాయి నిర్మూలనకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు.అట్లాగే బాల్కొండ నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలకు గంజాయి సప్లై అవుతుందని తన దృష్టికి వచ్చిందని..ఎక్కడి నుండి వస్తుందని మంత్రి పోలీసు అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరెడుకొండ మండలం లింగట్ల, బోర్గాం గ్రామాల నుంచి సరఫరా అవుతుందని,నిఘా పెంచామని మంత్రికి పోలీసు అధికారులు వివరించారు. వెంటనే అదిలాబాద్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ తో మంత్రి ఫోన్లో మాట్లాడారు..ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి సాగు కాకుండా,సరఫరా కాకుండా చూడాలని..సరఫరా చేస్తున్న వ్యక్తులను గుర్తించి బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని అదేశించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో మత్తు పదార్థాల నిర్మూలన కోసం కఠిన చర్యలు చేపట్టారని ఈ సంధర్బంగా గుర్తు చేశారు..అదే విధంగా గంజాయి సాగు చేసే వారికి రైతు బంధు కట్ చేస్తామని,పైగా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరికలు తెలియజేయాలని అన్నారు.

ప్రజల్లో... ముఖ్యంగా యువతలో గంజాయి వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచన చేశారు. గంజాయి నిర్మూలణ కార్యక్రమాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసి వారిని చైతన్య వంతులను చేయాలని చెప్పారు. ఎక్కడికక్కడ ప్రజలే కథానాయకులు అయితే అనుకున్న లక్ష్యం దిశగా పయనిస్తామని మంత్రి పోలీసు అధికారులతో అన్నారు.

ఈ సమావేశంలో నిజామాబాద్ సిపి,ఎస్పీ కామారెడ్డి , ఏసీపీ ఆర్మూర్, సి.ఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోండి



హైకోర్టు ఆర్డర్ ప్రకారం వరద బాధితులకు, పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు డిమాండ్

గత ఐదు నెలలుగా ఇంటి స్థలాల కోసం వరద బాధితులు, పేదలు కొనసాగిస్తున్న ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం 437/1 ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు కేటాయించి, పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం 143వ రోజు వరద బాధితుల ఆందోళన శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆవునూరి మధు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ వరద బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం 10000, ప్రత్యేక ప్యాకేజీ 1000 కోట్లు ప్రకటించి, మెరక ప్రాంతంలో స్థలం సేకరించి, డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఆరు నెలలు కావస్తున్నప్పటికి ఇంతవరకు చర్యలు చేపట్టలేదని అన్నారు. బాధితులు, పేదలందరూ అప్పటినుండి ఇప్పటిదాకా ఆందోళన శిబిరంలో దీక్షలు కొనసాగిస్తూ, 437/1 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలు నిర్మించుకొని ఉంటున్న క్రమంలో, ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వం బాధితులకు, స్థానిక ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించి, శాంతి భద్రతల సమస్యగా చూపి, బాధితులను, పేదలను వెల్లగొట్టడానికి పథకం పన్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ హైకోర్టు జడ్జిమెంట్ ఆధారంగా, ప్రజల మధ్య వైశమ్యాలకు తావు లేకుండా హైకోర్టు తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా ఉన్నతాధికారులపై ఉన్నదని తెలిపారు. వెంటనే జిల్లా అధికార యంత్రాంగం స్పందించి వరద బాధితులకు, పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజా కృష్ణ, బండ్ల వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు మలికంటి రాము, నాయకులు వైఎస్ రెడ్డి, పొనగంటి వెంకన్న, ఆర్ లక్ష్మి, కుంజ భద్రమ్మ, జీనత్, మంగీలాల్, కృష్ణవేణి, వెంకటమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

## బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఎర్ర కృష్ణ జాంభవ్.

**కొండమల్లేపల్లి/శుభ తెలంగాణ/జనవరి 3)**

కొండమల్లేపల్లి పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మాతా సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంభవ్ మరియు నియోజకవర్గ ఇన్చార్జి రామావత్ రమేష్ నాయక్ హాజరై సావిత్రిబాయి సేవలను గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గ్యారే యాదగిరి రామకృష్ణ జానీ రాజు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ నిధులతో కస్తూరిభా లో సోలార్ లైటింగ్స్ మంజూరు.

- వెంటనే లక్ష రూపాయలు మంజూరు చేసిన ఎంపీ కవిత.

గూడూరు మండలంలోని బ్రాహ్మణ పెల్లి గ్రామ పంచాయతీలో ఉన్న భడినటువంటి కస్తూరిభా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో విద్యార్థులు రాత్రిపూట బయటకు వెళ్లే సమయంలో లైటింగ్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎంపీ మాలోత్ కవిత తో వారి గోడును వెల్లబుచ్చుకున్నారు. రాత్రిపూట చదువుకునే సమయంలో కూడా సరైన వెలుతురు లేకపోవడం వల్ల చదువుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని చీమలు దోమలు తిరుగుతున్నాయని ఎప్పుడూ ఏ సమయంలో పాములు, తేళ్లు,ఎటు నుంచి వస్తాయో భయంతో ఉంటున్నామని విద్యార్థులు మాలోతు.కవితతో వారి ఆవేదనను తెలియజేశారు.

# బయ్యారంలో సావిత్రిబాయి పూలే 192 వ, జయంతి వేడుకలు





మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే గారి192 వ జయంతి సందర్భంగా బీసీ జనసభ జిల్లా అధ్యక్షుడు చల్లా గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ రోజు బయ్యారం మండల కేంద్రంలో పూలే దంపదుల విగ్రహాలకు పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రజా కవి కొమిరె వెంకన్న మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడారాని, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించి ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిరాని, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందని కొనియాడారు....

అనంతరం జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో అవార్డు పొందిన బయ్యారం వాసి కేస సందీప్ యాదవ్ ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో జగ్గు తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బోడ రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, రైతు బంద్ సమితి మండల అధ్యక్షుడు రేఖ ఉప్పలయ్య, టిఆర్ఎస్ నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి రాజు, వీరబోయిన సంపత్, నందగిరి భద్రయ్య, %ు% న్యూస్ రిపోర్టర్ తుడుం రాజేష్, యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల దిలీఫ్, బీసీ జనసభ మండల నాయకులు %ూణ% మౌలాన, ఒరుగంటి శ్రీకాంత్, స్వర్గం వెంకన్న తదితరులు పాల్గొన్నారు....

## సావిత్రిబాయి స్ఫూర్తితో ముందుకెళ్లాలి

- సావిత్రిబాయి స్పూర్తితో బాలికలు, మహిళలు ముందడుగు వేయాలని ఎంఈఓ గుగులోతు రాము అన్నారు.



దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తొర్రూరు వాసి వజినెపల్లి శ్రీదేవి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం 150 మంది చిన్నారులకు నీతి పుస్తకాలను అందజేశారు.

క్లబ్ అధ్యక్షురాలు వజినెపల్లి దీప నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడారు.

సమాజంలో విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలోనే మహిళలు పురుషులతో సమానంగా ఉండాలని సావిత్రిబాయి పోరాడినట్లు చెప్పారు. బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితమంతా పనిచేసిన జ్యోతీరావ్ పూలే తరహాలోనే.. సావిత్రీబాయి సైతం మహిళల కోసం పని చేశారని కొనియాడారు.

సమాజంలో ప్రతి బాలిక, స్త్రీ విద్యావంతులైతేనే... సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఆమె ఆశయాల సాధనకు మహిళా లోకం నిర్మాణాత్మక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.

జన్మదినం ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, పుట్టినరోజు వేడుకలు సామాజిక కార్యక్రమాలకు నాందిగా మారాలని కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి ఆధ్వర్యంలో స్థానికుల జన్మదినాల సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం మంచి సాంప్రదాయమన్నారు.

ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పి. వెంకటేశ్వర్లు, రీజియన్ కార్యదర్శి సరేష్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వజినపల్లి శైలజ, కోశాధికారి చీదర నీలిమ, పూర్వాధ్యక్షురాలు రేగూరి శ్రీదేవి, తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, కూన పద్మావతి, బిజ్జాల రాజేశ్వరి, నెలకుర్తి రోజా, వజినపల్లి మౌనిక,

పాఠశాల హెచ్ఎం గుంటుక యాకయ్య,

ఉపాధ్యాయులు హైమావతి, విమలాదేవి, సోమేశ్వర్, రోజా రాణి, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

## తొర్రూర్ మండలం గీరిజన సమన్యాయ కమిటీ అధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి జయంతి జరపడం జరిగింది



☛ సావిత్రిబాయి ఆశయాలను ఆచరణలో అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ

☛ బాలిక పుట్టినప్పటి నుంచి ప్రతి దశలో మహిళలకు చేయుత

బివిద్య ద్వారానే మహిళల వికాసం జరుగుతుందని నమ్మి, తొలి ఉపాధ్యాయురాలుగా విద్యను బోధించి, మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి, దళిత, బహుజన స్త్రీ జనోద్ధరణ కోసం తన జీవితాంతం కృషి చేసిన శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల అధ్యక్షులు దారావత్ జైసింగ్ గారు మండల ప్రధాన కార్యదర్శి జాటోత్ సాయికృష్ణ స్వామి ప్రభుత్వ ఉద్యోగి దారావత్ కిషన్ నాయక్ గారు వీమల గారు %వ్ఎ% పాల్గొని లి నివాళులు అర్పించారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ సేవలు ప్రశంసనీయం

- రీజియన్ చైర్మన్ రేగురి వెంకన్న
- లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్ సేవలు ప్రశంసనీయమని రీజియన్ చైర్మన్ అన్నారు



లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ శ్రీ కన్నా పరశు రాములగారి జన్మదిన సందర్భంగా టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చార్టర్ ప్రెసిడెంట్ సూరం రాణి ఉపేందర్ రెడ్డి సహకారంతో వందేమాతరం ఫౌండేషన్ లోని విద్యార్థులకు వ్యక్తిగత సరుకులు పంపిణీ చేశారు అదేవిధంగా పాటి మీద ఆలయంలో అయ్యప్ప స్వామి మాలదారులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది

ఈ సందర్భంగా టీచర్స్ క్లబ్ అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రీజియన్ చైర్మన్ రేగురి వెంకన్నహాజరై మాట్లాడుతూ అన్నార్తులను ఆదుకోవడం అవసరార్థులకు సహాయం చేయడం లయనిజం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఇల్లెందుల శ్రీనివాస్ మరియు తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని, చత్రపతి శివాజీ చౌక్ వద్ద సావిత్రిబాయి పూలే192వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఆశయాలను గుర్తుచేసి ఘనంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, జయంతి వేడుకలు నిర్వహించి ఆమెకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో, అలుపెరుగని కృషిచేసి ఆడపిల్లల చదువుల కోసం, నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సమాజంలో రూగ్మాతలను రూపుమాపడానికి, విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిని, సమాజంలో అసమానతల మీద స్త్రీ అభ్యున్నతి కోసం, అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాలల్లో విద్య వ్యాప్తి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో, జాతీయ బిసి సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి యాదగిరి, మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రాజ్, మరియు గుల్లని సాయిలు, మండల ఉపాధ్యక్షుడు భానుచందర్ గౌడ్, యూత్ అధ్యక్షులు సాయికిరణ్, దయానంద్, వడ్ల శివకుమార్, రమేష్, కొండ సత్యం, సూర్య, వెంకటేష్, గాండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి ఘన నివాళులు

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన హయత్ నగర్ డివిజన్ కళ్లెం నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులు కావాలంటే చదువు ద్వారానే సాధ్యమని భావించిన సావిత్రిబాయి పూలే గారు తన భర్త సహకారంతో చదువుకుని అనంతరం పాఠశాలను స్థాపించి అనుగారిన వర్గాలు బాలికలకు విద్యను అందించారు.విద్యతోపాటు సమాజంలో మహిళల వివక్షకు గురవుతున్నారని గ్రహించి సత్య శోధక్ సమాజ్ ద్వారా మూఢనమ్మకాలను సతీసాగమనం వితంతు వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. వారు నింపిన స్ఫూర్తితో నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు, దళిత సంఘాల నాయకులు,పలు పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ సభ

- జనవరి 26 నుంచి రేవంత్ రెడ్డి పాదయాత్ర సన్నాహక సమావేశం
- సభలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు




టేకులపల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రం లో జిల్లా నాయకుల, కార్యకర్తల సమావేశం లో లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ జనవరి 26వ తారీఖున రేవంత్ రెడ్డి పాదయాత్ర భద్రాచలం నుంచి ప్రారంభం కానుంది ఈ కార్యక్రమనీ జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చారు భూక్యా దళ్ సింగ్ నాయక్ సర్పంచ్ భూక్యా గంగా బాయి కిషోర్ డాక్టర్ శంకర్ నాయక్ టేకులపల్లి మండల మాజీ అధ్యక్షులుగుండా నరసింహారావు జిల్లా మహిళా నాయకురాలు విజయలక్ష్మి ములకలపల్లి మండల అధ్యక్షులు పెటేటి నరసింహారావు మణుగూరు మండల అధ్యక్షులు గురిజాల గోపి దమ్మపేట మండల అధ్యక్షులు హరి బాబు అశ్వారావుపేట మండల అధ్యక్షులు చిన్నకేశవ రావు అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షులు బానోత్ భీముడు ఎంపీటీసీ ఊకె రామకృష్ణ గుడిపూడి సత్యనారాయణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వాళ్లకి లక్కినేని సురేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బోధనోపకరణాల మేళాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ శ్రీలత



సావిత్రి బాయి పూలె జయంతి సందర్బంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రాంగణం ఎమ్ పి పి ఎస్ బూర్గంపహాడ్ లో ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనోపకరణాల మేళా కి హాజరైనారు,

ఈ సందర్బంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ సమాజంలో అసమానత మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం, ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతాలను రూపుమాపడానికి విశ్లేష కృషిచేసిన సామాజిక ఉద్యమ మూర్తి, సావిత్రి బాయి పూలే గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు, అలాగే ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదద్దాడానికి ఎల్లప్పుడూ తోర్పడుతూ ఉంటారని తెలిజేశారు, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించటానికి ఉపాధ్యాయులు విద్యార్థులకు కావలిసిన సహాయం సహకారాలను అందించాలని సూచించారు,

పిల్లలకి ఎలా చదువు చెపితే అర్థమవుతుందో ఉపాధ్యాయులు తయారు చేసిన పరికరాలను చూసి అన్ని సబ్జక్ట్స్ గురించి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న , ఎమ్ ఈ ఓ సమ్మయ్య , జిల్లా కోర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు, బూర్గంపహాడ్ మండల ప్రైమరి స్కూల్లా ఉపాధ్యాయుని ఉపాధ్యాయలు,విద్యార్థుల పాల్గొన్నారు

## అమ్మను మించిన దైవం, ప్రేమ ప్రపంచంలో లేదు

- అమ్మ వర్ధంతి సందర్భంగా పండ్లు బిస్కెట్లు పంపిణీ
- తల్లిదండ్రులు ఉండి పిల్లల్ని అనాధాశ్రమంలో వదిలేయడం చాలా బాధాకరమైంది
- పాలమోని రాఘవేందర్ యాదవ్

ఇబ్రహీం పట్నం :





యాచారం మండలం మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన పొలమోని ఐలమ్మ కుమారులు మహేందర్ యాదవ్, సురేష్ యాదవ్, రాఘవేందర్ యాదవ్ వారి అమ్మ 13 వర్ధంతి సందర్భంగా మంగళవారం రాఘవేందర్ యాదవ్ , వినోభనగర్ వికలాంగులకు, బాలగ్రామ్ లో ఉన్న అనాధ ఆశ్రమంలోని వారికి ఇబ్రహీంపట్నం ప్రభుత్వ దవాఖాన లో పండ్లు, యాచారం లో బిస్కెట్స్ వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పొలమోని రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ మా అమ్మచనిపోయిన రోజు గుర్తు చేసుకుంటూ మేము తల్లిదండ్రులు లేని లోటు చిన్నప్పటినుంచి అనుభవించి ఈ స్థితికి వచ్చామని ప్రతి ఒక్కరూ దయచేసి తమ తల్లిదండ్రులను అనాధ ఆశ్రమంలో వదిలేయకుండా తాము ఎక్కడి నుంచి వచ్చాము అనే విషయాన్ని గ్రహించి తల్లిదండ్రుల ప్రేమ పొందాలని తల్లి తండ్రి లేని వారికి ఆ విషయం తెలుస్తుందని తల్లి తండ్రి ఉన్న మీరు తల్లితండ్రులను ఇలా అనాధ ఆశ్రమంలో వదిలేయకుండా తమరి వద్దకు తీసుకోవాలని మనం ఏ స్థితిలో ఉన్న ఆ స్థితికి కారణం మన తల్లిదండ్రులు అని మరువద్దని ప్రతి పేదవారికి మా అమ్మ గుర్తుగా ప్రతి సంవత్సరం ఇలాగే అనేక సహాయ కార్యక్రమాలు చేపడతామని పొలమోని కుటుంబ సభ్యుల తరఫున తెలియజేస్తున్నానని తెలిపారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com